# అభ్యర్థుల ఖర్చుల వివరాలు నమోదుచేయాలి

- పర్యవేక్షణలో ఎలాంటి లోపం లేకుండా చూడాలి
- సెంట్రల్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ బేరా రామ్ చౌదరి
- పేడ్ న్యూస్, సోషల్ మీడియాపై దృష్టి సారించండి
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్



బేరా రామ్‌చౌదరికి మొక్కను అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీలు

నాగర్‌కర్నూల్, నవంబర్ 3 : జిల్లాలో శాసనసభ నియోజకవర్గాల్లో ఎన్నికల్లో పో టీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివ రాలను నా మినేషన్ వేసిన నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని ఎన్నికల కమిషన్ నియమించిన జిల్లా వ్య య పరి శీ కుడు బేరా రామ్‌చౌదరి అన్నారు. శుక్ర వారం కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లతో కలిసి కేంద్ర ఎన్నికల వ్యయ పర్యవేక్షకుడు భేరా రామ్‌దరి, శుక్ర వారం ఐడివోసీ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల పర్యవేక్షణ నో డల్ అధికారులు, నియోజకవర్గాల స హాయ వ్యయ పర్యవేక్ష కులు, అకౌం టింగ్ టీమ్‌ల సభ్యులతో సమా వేశం నిర్వహించి వారి విధులపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా భేరా రామ్‌దరి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకోసం ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్ టీమ్, వీడియో సర్వేయలెన్స్ టీమ్, వీడియో పరిశీ లన టీమ్, అ కౌంటింగ్ టీమ్‌ల సభ్యులు జిల్లాలో సమర్థవం తగా తమ బాధ్య తను నిర్వర్తించే లా చూడాలని నోడల్ అధికారు లను ఆదేశిం చారు. జిల్లాలో నాగర్‌క ర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట శాసనసభ నియోజక వర్గాకు జర గనున్న ఎన్నికల్లో పోటీ చేసే రాజ కీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ఖర్చుల వివ రాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌం టింగ్ టీమ్, వీ ఎస్‌టీ, వీవీటీలు చేపట్టే నమోదు ప్రక్రియ ను చేయాల న్నారు. రాజకీయ పార్టీలు, అ భ్యర్థులు నిర్వహించే ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్‌షోలు అన్నింటి ని వీడియో సర్వేయలెన్స్ టీం సభ్యులు రి కార్డింగ్ చేసి వీడియో పరి శీలించి వివ రాల ను అకౌంటింగ్ టీమ్ సభ్యులకు సమన్వ యం చేసుకోవాల న్నారు. వివ రాలను షా డో పరి శీ కుల రిజిస్టర్‌లో నమోదు చేయాల ని తెలిపారు. అనంతరం పూర్తి వివ రాలను రిట ర్నింగ్ అధికారులకు సమర్పిం చాల న్నారు. ర్యాలీలు, సమావేశాలు ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయిం చిన రేట్‌ల ప్రకారం నమోదు చేయాలన్నారు. అభ్య ర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తర్వాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మూడు రోజుల వ్యవధి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అనుమతి తీసుకున్న వాహ నాలు కంటే ఎక్కువ ఉప యోగిం చిన ఖర్చులు నమోదు చేసి అనుమతి రద్దు చేయాలన్నారు. కరపత్రాలు, పోస్టర్‌లు, ఫ్లెక్సీలు ముద్రిం చిపడు ప్రింటర్, ప్రచురణ కర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం నిబం ధనలు పాటిం చాల న్నారు. జిల్లా వ్యయ పరి శీలన కమిటీ నోడల్ అధికారి జిల్లా సహకార అధికారి శ్రీని వాస్ బాబు, సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సహాయ వ్య య పరిశీలన అధికారులు రిటర్నింగ్ అధికా రులతో సమన్వయం చేసుకోవాల న్నారు జిల్లా వ్యాప్తంగా ఎస్ఎస్‌టీ, వీఎస్‌టీ, ని యో జకవర్గానికి నాలుగు చొప్పున నియమించి తనిఖీలు ముమ్మరం చేశార న్నారు. ప్రతి చెక్ పోస్టువద్ద వద్ద నిర్వహించే తనిఖీ లను కలెక్ట రేట్ నుంచి ప్రత్య క్షంగా పర్యవేక్ష ణ చేస్తు న్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యయ నోడల్ అధికారి శ్రీని వాస్‌బా బు, ఎన్నికల జిల్లా పర్యవేక్షణ కమిటీ నో డల్ అధికారులు నర్సిం గ్‌రావు, రమాదేవి, ఏపీఆర్‌వో తిరుప తయ్య, సహాయ వ్యయ పర్య వేక్షకు లు పాల్గొన్నారు. కాగాక లెక్టరేట్ లో మీడియా సెంటర్‌ను బేరా రామ్‌చౌదరి ఎంసీఎంసీ పని తీరును, రికార్డులను, దినపత్రికలను పరి శీ లించారు.

### అబ్జర్వర్‌ను కలిసిన కలెక్టర్, ఎస్పీ

ఎన్నికల నేప థ్యంలో జిల్లా కేంద్రానికి ఎన్నికల వ్యయ ఖర్చుల కేంద్ర పరి శీకుడు బేర రామ్‌చౌ దరిని శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లు కలిశారు. మొద టిరోజు ఎన్నికల అధి కారులతో సమా వేశ మైన సందర్భంగా ఆయన పూలమొ క్కను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు.

# మొదటిరోజు రెండు నామినేషన్లు

నాగర్‌కర్నూల్, నవంబర్ 3 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గెజిట్ నోటిఫికేషన్ విడు దలైన సందర్భంగా నాగర్‌క ర్నూల్ అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి వెంకట్‌రెడ్డి శుక్ర వారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారం భించారు. స్థానిక ఆర్డీవో కార్యాల యంలో నోటీస్ బోర్డ్‌ల ఎన్నికల గెజిట్‌ను ప్రదర్శించారు. శుక్ర వారం నుంచి నాగర్‌క ర్నూల్ అసెంబ్లీ స్థానానికి నామి నేషన్ల ప్రక్రియ ప్రారం భమైం దని, దాఖలుకు ఈనెల 10వ తేదీ అని, 13న నామినేషన్ల పరిశీలన జరుగు తుం దని ఆయన వెల్లడిం చారు. అభ్యర్థులు ఈ నెలా 15లోగా తమ పేర్లను ఉపసం హరిం చుకోవచ్చని తెలి పారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతిదశలోనూ మార్గదర్శ కాలను కచ్చితంగా పాటిం చాలని ఆయన కోరారు.

### రెండు నామినేషన్లు దాఖలు :

శుక్రవారం నాగర్‌క ర్నూల్ అసెంబ్లీ స్థానానికి రెండు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి వెంక ట్‌రెడ్డి వెల్లడించారు. మొదటిరోజు కె.శంకర్ సమైక్యాంధ్రత పరిరక్షణ సమితి పార్టీ నుంచి ఒక నామినేషన్, స్వతంత్ర్య అభ్యర్థిగా మరో నామినేషన్‌ను దాఖలు చేశారు.

## ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం

**-జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్**

నాగర్‌కర్నూల్, నవంబర్ 3 : జిల్లాలో 2023–24 సాధారణ ఎన్నికల ను శాంతియుతంగా ప్రశాంతం వాతావరణంలో నిర్వహిం చేదుకు పూర్తిగా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ తెలిపా రు. శుక్ర వారం సాయంత్రం కలెక్టరేట్ ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ సమావే శ మందిరంలో విలేకరులతో సమావేశాన్ని నిర్వహిం చారు. అనంతరం కలె క్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ నియమ, నిబంధనలు పాటిం చేదుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల నిర్వహణకు 16మంది జిల్లాస్థాయి సీని య ర్ అధికారులను ఎన్నికల పర్య వేక్షణ నోడల్ అధికారులను నియ మించామన్నారు. నోడల్ అధికారులు ఎంసీసీ, ఎంసీఎంసీ అధికారులకు ఎప్పటికపుడు సమావేశాలు నిర్వహించి ఎన్నికల నిర్వహణ గైడ్ లెన్స్‌లను చెప్పాలన్నారు. జిల్లాకు కేంద్ర ఎన్నికల సంఘం ఎక్స్పెం డిచర్, జర్నల్, పోలీస్ అబ్జర్వర్లను నలుగురు సీనియర్ అధికారులను అందులో ఇద్దరు ఐఏఎస్ ఒకరు ఐఆర్ ఎస్ ఒకరు ఐపీఎస్ అధికారులను నియమిం చినట్లు తెలిపారు. నియో జకవర్గాల నామినేషన్ ప్రారంభం అయిం దన్నారు. నాగ ర్‌కర్నూల్ అసెం బ్లీతోపాటు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం స్థానాలకు ఇద్దరు ఎమ్మెల్యే అభ్యర్థులు పోటీ చేసేందుకు 4 నామినేషన్ పత్రాలను వేశా రని కలెక్టర్ తెలిపారు. ఓటు హక్కు కలిగిన వారం దరు ఓటు వేసే సౌకర్యం కల్పిం చామని చెప్పారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువ కులకు ఓటర్ ఐడీ ఎపిక్ కార్డులను జారీ చేయడం జరి గిం దన్నారు. జర్నలిస్టులు ఈనెల 8వ తేదీలోగా తమ పేర్ల వివ రాలను ఫామ్ 12 లో నమోదు చేసు కొని డిపిఆర్‌ఓకు అందజేయాలన్నారు. సమావేశంలో ఏపీఆర్ఓ తిరుప తయ్య, ఎంసీఎంసీ కమిటీ సభ్యులు దినకర్, శ్రీధర్, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



లింగసానిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

బిజినపల్లి, నవంబర్ 3 : బీఆర్ఎస్‌తోనే తెలంగాణ మరింత అభివృద్ధి చెందిందని మర్రి జమున శుక్రవారం మండలంలో లింగసా నిపల్లిలో ఇంటింటి ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్యం రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి మర్రి జనా ర్దన్‌రెడ్డిని అధికమెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీ నివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి, గ్రామసర్పంచ్ సుగుణమ్మ, లక్ష్మయ్య, శ్రీనివాస్, గోవర్ధన్‌రెడ్డి, మొగులాలు, సుధాకర్, వనజారెడ్డి, గిరిజారెడ్డి, మణెమ్మ , పురుషోత్తంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముమ్మర తనిఖీలు

నాగర్‌క ర్నూల్, నవంబర్ 3 : జిల్లాలో ఎన్నికల నేప థ్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేప థ్యంలో రాష్ట్రంలో ఎల క్షన్‌కోడ్ అమల్లోకి ఉన్నం దున జిల్లాలో చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటుతనిఖీలు చేస్తున్నట్లు ఎస్పీ వెల్ల డిం చారు. ఇప్పటివరకు చేపట్టిన తనిఖీల్లో రూ.కోటి 91ల క్షల78వేల స్వాధీనం చేసుకొని 3,413 లీటర్ల మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు. ఇంకా 277 కేసుల్లో 559 మంది బైండోవర్ చేశా మన్నారు. అనుమతులు లేనివి 9 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్ల డిం చారు. అక్ర మంగా నగదు, మద్యం, ఆభర ణాలు వంటివి తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు.

## విద్యార్థుల సామర్థ్యాల సాధన పరీక్ష

తిమ్మాజిపేట, నవంబర్ 3 : మండలంలో వివిధ పాఠశాలలో తరగతి గదులను నేర్చుకున్న అంశాలపై విద్యార్థులకు వారి సామర్థ్యాలపై పరీక్షను నిర్వహించారు. మండలంలో ఎంపిక చేసిన 19 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పరీక్షలను నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పరీక్షలో మండలానికి చెందిన మొత్తం 678 మంది విదార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

SHRIRAM Finance
**వాహనములు అమ్మబడును**

| SNo. | VEHICLE NO. | DISCRIPTION | MODEL |
|---|---|---|---|
| 1 | TS05UA-4582 | MAHINDRA BOLERO MAXITRUCK KPLUS | 2015 |
| 2 | TS31C-6247 | NEW HOLLAND 5500 | 2018 |
| 3 | TS05FE-8674 | SONALIKA INTERNATIONAL DI 42 RX | 2014 |
| 4 | TS32-6135 | BALKAR B525 TRP COMBINE HARVESTER MH605DI4WNOVO | 2016 |

పై వాహనాలు తేది : 07-11-2023 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
H.No. 9-47,9-48,9-49, 1st Floor, Vasavi Padmavathi Complex,
పుల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన, నాగర్‌కర్నూల్. 9542518656

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**PLOT FOR SALE**
★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357
NT-MBNR

**BUSINESS OFFER**
★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**KIDNY STONES**
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం॥, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580.
NT-320707

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**ప్లాటు అమ్మబడును**
భగీరథ కాలనీ రోడ్ నెంబర్ 7/B, తూర్పు ఫేసింగ్ కల్గిన 200 గజముల ప్లాటు అమ్మకమునకు కలదు. కాంపౌండ్ వాల్ కట్టి, గేటు పెట్టబడి ఉంది.
* క్లియర్ టైటిల్ * స్పాట్ రిజిస్ట్రేషన్
సంప్రదించాల్సిన ఫోన్ నెం.
6301465612
No brokers please, genuine parties may contact.

**PLOT FOR SALE**
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794